


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 01-12-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 70 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## పరిపాలన, రాజకీయం
# సమన్వయం కావాలి

- పొలిటికల్ గవర్నెన్స్ దిశగా ముందుకెళ్తున్నాం
- మోదీ పాలనతో ప్రజల్లో అసహనం
- దేశ రాజకీయాలు రాష్ట్రంపై ప్రభావం చూపుతాయి
- రాష్ట్రస్థాయి కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి



అమరావతి: పరిపాలన, రాజకీయం రెండూ సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత తనపై ఉందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. అందుకే పొలిటికల్ గవర్నెన్స్ దిశగా ముందుకెళ్తున్నట్లు వెల్లడించారు. దేశ రాజకీయాలు రాష్ట్రం మీద ఎంతో ప్రభావం చూపుతాయని, దేశం బావుంటే రాష్ట్రం కూడా బావుంటుందని స్పష్టం చేశారు. అమరావతి ప్రజావేదికలో రాష్ట్రస్థాయి కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి కీలకోపన్యాసం చేశారు. ఒక విజన్‌తో నాడు హైదరాబాద్‌ని అభివృద్ధి చేశానన్నారు. మైక్రోసాఫ్ట్, ఔటర్ రింగ్ రోడ్, మెట్రో తీసుకురావడంలో చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. నగరాన్ని నాలెడ్జ్ ఎకానమీగా అభివృద్ధి చేశాం. శంషాబాద్ విమానాశ్రయానికి 5వేల ఎకరాలు అవసరమా? అని ఆ రోజు ప్రశ్నించిన వారు ఉన్నారు. అప్పట్లో హైదరాబాద్‌కు తొలి అంతర్జాతీయ విమాన సర్వీసు నడపడంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ఇప్పుడు అమరావతికి అవే ఇబ్బందులు పడుతున్నాం. హైదరాబాద్‌కు అంతర్జాతీయ విమాన సర్వీసులు నేను సాధించిందే. అదే స్ఫూర్తితో అమరావతికి కూడా అంతర్జాతీయ విమాన సర్వీసులు సాధిస్తాం. కేసీఆర్ హైదరాబాద్‌లో ఫాంహౌజ్ తప్ప ఏం కట్టారు? సైబరాబాద్ మా విజన్ వల్లే వచ్చింది అని చంద్రబాబు అన్నారు.

చెప్పినదానికి, చేసినదానికి పొంతనలేకుండా పాలన సాగిస్తే ప్రజల్లో అసహనం తప్పదని చంద్రబాబు అన్నారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయేలా కేంద్రంలో నరేంద్రమోదీ పాలన సాగుతోందని దుయ్యబట్టారు. మోదీపై ప్రజలు ఆరోజు ఎన్ని ఆశలు పెట్టుకున్నారో ఇప్పుడంత నిరాశలో కూరుకుపోయారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు కోసం రూ.16వేల కోట్లు ఖర్చుపెట్టామని.. జాతీయ ప్రాజెక్టుగా కాంగ్రెస్ హయాంలోనే గుర్తించిందని, ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం చేతుల మీదుగా నిర్మించాలని ప్రణాళిక సంఘం సిఫారసు చేసిందన్నారు.




## ఓటమినెరుగని రాజకీయ చతురుడు

*గంటా.. ఈ పేరు రాష్ట్ర రాజకీయాల్లో పేరుమోసిన ఇంటి పేరు. గంటా పుట్టింది ప్రకాశం జిల్లా, జరుగుమల్లి మండలంలోని కామెపల్లి గ్రామం. 20 ఎకరాల సామాన్య బలిజ రైతు రోశయ్య, నారాయణమ్మ దంపతులకు మొదటి కుమార్తె ప్రమీల కాగా, పెద్ద కుమారుడు గంటా శ్రీనివాసరావు రెండవ కుమారుడుగా చిరంజీవి జన్మించారు. 1000లో అనకాపల్లి పార్లమెంటు స్థానం నుండి పోటీ చేసి గెలిచి లోక్‌సభలో అడుగుపెట్టారు. అప్పటి తన రాజకీయ గెలుపుతో ఉత్తరాంధ్ర జిల్లాలో ముఖ్యమైన విశాఖ, అనకాపల్లి ప్రాంతాల్లో తనదైన రాజకీయ చతురతతో ప్రత్యర్థుల వ్యూహ-ప్రతివ్యూహాలతో నిరంతరం పోటీపడుతూ తన తెలివితేటలతో సామాజిక వర్గ అండదండలతో శ్రీనన్నగా అభిమానులచే ముద్దుగా పిలవబడుచు 2004 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2009లో మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో చేరి గెలుపొందారు. కాంగ్రెస్ అధిష్టానం కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి చేయడం అప్పటికి ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయడం వలన చిరంజీవికి కేంద్ర మంత్రి పదవిని ఇచ్చి రాష్ట్రంలో గంటాకు పెట్టుబడులు, మౌలిక వసతులు, విమానయాన శాఖ మంత్రి పదవిని ఇచ్చారు. 2014లో తెలుగుదేశం పార్టీలో చేరి భీమిలి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికై చంద్రబాబు నాయుడు మంత్రి వర్గంలో విద్యా శాఖ, మానవ వనరుల శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. తాను ఏ పార్టీలో ఉన్నా గెలుపు తన ఇంటి పేరుగా మార్చుకుని రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా పోటీ చేసినా గెలిచే నేతగా ఎదిగారు. గంటాను కాపు సామాజిక వర్గం రాజకీయాలలో కీలక నేతగా చూస్తుంది. కాపు కార్పొరేషన్, కాపులను బి.సి.లలో చేర్చడం వంటి కీలకమైన అంశాలలో ముఖ్యమంత్రిని ఒప్పించి వాటిని అమలు పరిచేలా కృషి చూస్తున్న ముఖ్య నేతల్లో గంటా ఒకరు.*

## వైసీపీకి ఎదురుదెబ్బ

- రాజీనామా చేసిన ఉషాకిరణ్
- మహిళా విభాగం నిస్తేజం వార్త 4వ పేజీలో..



## ఎయిడ్స్ నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి
డా. తిరుపతిరావు






## ప్రపంచానికి భారత్ బహుమతి యోగా
## అర్జెంటీనాలో మోదీ బిజీ బిజీ



బ్యూనస్‌ఎయిర్స్: అర్జెంటీనా వేదికగా జరుగుతున్న జీ20 సదస్సులో పాల్గొనేందుకు గురువారం బ్యూనస్‌ఎయిర్స్ చేరుకున్న భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ.. పలు కీలక భేటీల్లో పాల్గొన్నారు. సౌదీ అరేబియా యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్‌తో విడివిడిగా చర్చలు జరిపారు.

సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్‌తో ఫలప్రదమైన చర్చలు జరిగాయి. ఇరు దేశాల మధ్య ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా పలు అంశాలపై చర్చించాం అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఈ భేటీ అనంతరం ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్‌తో ప్రధాని తరువాయి 2లో..

# కుల వృత్తుల సంక్షేమాన్ని కోరి 'ఆదరణ' పథకం అందజేస్తాం

## - చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు



పంపిణీకు సిద్ధంగా ఇస్త్రీ పెట్టెలు



ఆదరణ పథకం క్రింద లబ్ధిదారునికి వాషింగ్ మెషిన్ అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు

చోడవరం : కుల వృత్తుల సంక్షేమాన్ని కోరి ప్రభుత్వం 'ఆదరణ' పథకం ప్రవేశపెట్టినట్లు స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు తెలియజేసారు. స్థానిక ఎం.పి.డి.ఒ. కార్యాలయంలో ఎం.పి.డి.ఒ జి.వి.చిట్టి రాజు అధ్యక్షతన శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆదరణ పథకంలో విడుదలైన యంత్రాలు, పరికరాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ మారుతున్న కాల ప్రవాహంలో చేతి వృత్తులు కొన్ని అంతరించిపోతున్నాయన్నారు. ఆధునిక పోటీ ప్రపంచానికి ధీటుగా నిలబడేందుకు ప్రభుత్వం సాంప్రదాయ వృత్తులను ప్రోత్సహించేందుకు "ఆదరణ" ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ పథకంలో 90 శాతం ప్రభుత్వ సబ్సిడీతో చేతి పనిముట్లను అందజేస్తున్నట్లు తెలియ జేసారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన లేని వారు నేటికీ దరఖాస్తు చేసుకోలేక పోయారని, వారి కోసం గడువు సమయాన్ని పొడిగించినట్లు తెలియ జేసారు. బి.సి., ఎస్సీ, మైనార్టీ వివిధ కార్పోరేషన్ల ద్వారా రుణాల మంజూరుకు కృషి చేసి రాజకీయాల కతీతంగా పేదలందరకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. నియోజక వర్గంలో ఆదరణ పథకం క్రింద 1191 పనిముట్లు మంజూరయ్యాయన్నారు. వాటిలో బుచ్చయ్యపేట 172, రోలుగుంట 245, రావికమతం 183, చోడవరం 280 మంది లబ్ధిదారులున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎం.పి.డి.ఒ చిట్టిరాజు మాట్లాడుతూ మండలంలో 127 మంది 10 శాతం కాంపోనెంటు సొమ్ము డిడి తీయాలన్నారు. ఇప్పటి వరకు 280 మంది దరఖాస్తు చేసుకున్న వారిలో 202 మందికి ఇస్త్రీ పెట్టెలు, వాషింగ్ మెషిన్‌లు అందజేసారు. ఈ కార్య క్రమంలో చోడవరం ఎం.పి.పి గూనూరు కొండతల్లి సత్య నారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మజ్జి శంకర్రావు, ఈఒఆర్డీ ఆంజనేయులు, మండల వ్యవసాయాధికారిణి బి.సత్యశ్యామల పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ప్రపంచానికి భారత్ బహుమతి యోగా

మోదీ సమావేశమయ్యారు. వాతావరణ మార్పులపై ఇరువురు చర్చించారు.

భారత్, అర్జెంటీనాను యోగా కలుపుతోంది: మోదీ

కీలక భేటీల అనంతరం ఓ యోగా కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. ఆరోగ్యం, శాంతి కోసం ఈ ప్రపంచానికి భారత్ ఇచ్చిన బహుమతి యోగా అని, దీని వల్ల భారత్, అర్జెంటీనా మధ్య దూరాన్ని తగ్గిస్తోందని మోదీ అన్నారు. యోగా వల్ల మీ శరీరం, మనసు రెండూ ఆరోగ్యంగా ఉంటాయి. ఇది శరీరానికి బలాన్ని ఇవ్వడమే గాక.. మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. మనసు ప్రశాంతంగా ఉంటే కుటుంబం, సమాజం, దేశం, ప్రపంచం కూడా శాంతియుతంగా ఉంటాయి అని మోదీ అన్నారు.

శుక్ర, శనివారాల్లో జీ20 శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ సదస్సులో ప్రధాని మోదీ కీలక ప్రసంగం చేయనున్నారు. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్, జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌లతోనూ మోదీ సమావేశం కానున్నారు. వ్యూహాత్మకమైన భారత్-పసిఫిక్ ప్రాంతంలో ప్రాబల్యం పెంచుకునేందుకు చైనా ప్రయత్నిస్తున్న నేపథ్యంలో మోదీ, ట్రంప్, జపాన్ అధ్యక్షుడు షింజో అబె మధ్య త్రైపాక్షిక భేటీ జరగనుంది.

# సుహాసిని కూకట్‌పల్లిలో పోటీచేస్తే తప్పేంటి?

## రానున్న ఎన్నికల్లో గెలిచేది ప్రజా కూటమే

హైదరాబాద్: కేపీహెచ్‌బీ బహిరంగ సభలో కూకట్‌పల్లి ప్రజాకూటమి అభ్యర్థి నందమూరి సుహాసిని పోటీపై మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలను సీపీఐ జాతీయ నేత నారాయణ ఖండించారు. శుక్రవారం ఆయన కేపీహెచ్‌బీలో సుహాసిని తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నారాయణ మాట్లాడుతూ.. సుహాసిని కూకట్‌పల్లిలో పోటీ చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. దేశంలో ఎవరు ఎక్కడైనా పోటీ చేయవచ్చన్నారు. అమెరికాలో చదివిన కేటీఆర్‌కు పోటీచేసే అర్హతల గురించి తెలియదా? అని ప్రశ్నించారు. తెలంగాణ శాసనసభను కేసీఆర్ ఎందుకు అర్థాంతరంగా రద్దు చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

కూటమి పేరు చెబితేనే కేసీఆర్, కేటీఆర్‌కు భయం పట్టుకుందన్నారు. పరిపాలన చేతకాక 9నెలల ముందే అసెంబ్లీని రద్దు చేశారని నారాయణ మండిపడ్డారు. తెలంగాణను అభివృద్ధి చేయడంలో తెరాస ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందన్నారు. రానున్న ఎన్నికల్లో గెలిచేది ప్రజా కూటమేనని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. డిసెంబర్ 11 తర్వాత కేసీఆర్ ప్రగతి భవన్ విడిచి ఫామ్‌హైస్‌లో వంకాయలు పండించుకోవడం ఖాయమని ఎద్దేవా చేశారు. కూకట్‌పల్లి ప్రజలు అభివృద్ధిని కోరుకుంటే సుహాసినిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రజాకూటమి అభ్యర్థి సుహాసిని, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందాడి శ్రీనివాసరావు, మాజీ మంత్రి మారెప్ప తదితరులు పాల్గొన్నారు.



10వవార్డు పరిధిలో గల రామకృష్ణాపురంలో 2వ రోజు గడప గడప కు నవరత్నాలు కార్యక్రమంలో మన తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాస్ వంశీకృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామంలో పరిస్తితులు చాలా అధ్వాన్నంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ సక్రమంగా లేక ఎక్కడిక్కడ నీరు నిల్వ వలన తరుచు వ్యాధులు భారీ న పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టాలు లేక, రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు చాలా ఉన్నాయని విణ్ణివించారు. సమస్యలు పరిష్కారంలో తన వంతు కృషి చేస్తానని త్వరలో జగన్మోహన్ రెడ్డి సీఎం అయిన వెంటనే పట్టాలు ఇప్పిస్తానని, రోడ్లు డ్రైనేజీ ని వెయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలతో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఆర్పీఏ రాష్ట్ర మీడియా సలహాదారుడిగా చైతన్య

కంచరపాలెం : రాష్ట్ర క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ అసోషియేషన్ రాష్ట్ర మీడియా సలహాదారుడిగా కంచరపాలెం ప్రాంతానికి చెందిన లంక చైతన్య నియమితులయ్యారు. ఈమేరకు అసోషియేషన్ రాష్ట్ర అద్యక్షుడు గిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాంజీల నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు. నగరంలోని ఆర్పీ పేట ఉన్నత పాఠశాలలో క్లస్టర్ సీ ఆర్పీ గా చైతన్య విధులు నిర్వహిస్తున్నారు . తనకు రాష్ట్ర కమిటీలో మీడియా సలహాదారునిగా నియమాకానికి కృషి చేసిన జిల్లా అద్యక్షురాలు గౌరీ, పలువురు రాష్ట్ర స్థాయి నాయకులకు ఈసందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# సుహాసిని కూకట్‌పల్లిలో పోటీచేస్తే తప్పేంటి?

## - కేటీఆర్‌కు నారాయణ ప్రశ్న

## - రానున్న ఎన్నికల్లో గెలిచేది ప్రజా కూటమే

హైదరాబాద్: కేపీహెచ్‌బీ బహిరంగ సభలో కూకట్‌పల్లి ప్రజాకూటమి అభ్యర్థి నందమూరి సుహాసిని పోటీపై మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలను సీపీఐ జాతీయ నేత నారాయణ ఖండించారు. శుక్రవారం ఆయన కేపీహెచ్‌బీలో సుహాసిని తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నారాయణ మాట్లాడుతూ.. సుహాసిని కూకట్‌పల్లిలో పోటీ చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. దేశంలో ఎవరు ఎక్కడైనా పోటీ చేయవచ్చన్నారు. అమెరికాలో చదివిన కేటీఆర్‌కు పోటీచేసే అర్హతల గురించి తెలియదా? అని ప్రశ్నించారు. తెలంగాణ శాసనసభను కేసీఆర్ ఎందుకు అర్థాంతరంగా రద్దు చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

కూటమి పేరు చెబితేనే కేసీఆర్, కేటీఆర్‌కు భయం పట్టుకుందన్నారు. పరిపాలన చేతకాక 9నెలల ముందే అసెంబ్లీని రద్దు చేశారని నారాయణ మండిపడ్డారు. తెలంగాణను అభివృద్ధి చేయడంలో తెరాస ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందన్నారు. రానున్న ఎన్నికల్లో గెలిచేది ప్రజా కూటమేనని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. డిసెంబర్ 11 తర్వాత కేసీఆర్ ప్రగతి భవన్ విడిచి ఫామ్‌హైస్‌లో వంకాయలు పండించుకోవడం ఖాయమని ఎద్దేవా చేశారు. కూకట్‌పల్లి ప్రజలు అభివృద్ధిని కోరుకుంటే సుహాసినిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రజాకూటమి అభ్యర్థి సుహాసిని, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందాడి శ్రీనివాసరావు, మాజీ మంత్రి మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా విఘ్నేశ్వర ఆలయ వార్షికోత్సవం



అనకాపల్లి : .కశింకోట మండలం అచ్చెర్ల గ్రామ పంచాయతీ శివారు గమినిపేట గ్రామంలో ఉన్న స్వయంభూ విఘ్నేశ్వర ఆలయ వార్షికోత్సవానికి జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన అన్న సమారాధనను సీతారాం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలంతా బేషరతుగా జనసేనకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నిమ్మదల సురేష్ రంగా, ఐ. నాయుడు, మూర్తి, కాండ్రేగుల సునీల్, గల్లా వినోద్, దాడి బుజ్జి, మళ్ల రాజా తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు సీతారాం అభినందన



అనకాపల్లి : కశింకోటకు చెందిన కరాటే క్రీడాకారిణులు జ్ఞానేశ్వరి, రమ్యశ్రీ అనే ఇద్దరు కరాటే క్రీడాకారిణులను జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం అభినందించారు. సీతారాం ఆర్థిక సాయంతో ఆ ఇద్దరు ఇటీవల జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొన్న సంగతి తెలిసిందే. ఆ పోటీల్లో ఇరువురు చెరో పతకం సాధించారు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి పడమటమ్మ తల్లి ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన సీతారాంను వారు మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈసందర్భంగా సీతా రాం మాట్లాడుతూ భవి ష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కశింకోట ఖ్యాతిని మరింత పెంచేందుకు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఉత్తాడ రామరాజు, అమరపల్లి సంతోష్, పాము పైడిరాజు, కాండ్రేగుల సునీల్, గల్లా వినోద్, జ్యోతుల గణేష్, దాడి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పురోగతితో సమాజాభివృద్ధి




రాయగడ : మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయంగా ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని భువనేశ్వర్ నుంచి వచ్చిన ప్రపంచబ్యాంకు ఎక్స్‌పర్టు సుస్మిత్ పాని అన్నారు. అటానమస్ కళాశాల రాజనీతిశాస్త్ర విభాగం ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ నీతి శాస్త్రం విభాగాధిపతి వి.ఆర్.రత్నశ్రీ అధ్యక్ష తన జరిగిన ఈ సదస్సులో పాని మాట్లాడుతూ ఒకప్పుడు ఇంగ్లాండ్ వంటి దేశాల్లో మహిళలకు ఓటు హక్కు ఉండేది కాదన్నారు. అలాగే ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో మహిళలు చదువుకునే అవకాశం ఉన్నా వారికి డిగ్రీ పట్టా ఇచ్చేవారు కాదని తెలిపారు. అయితే ప్రపంచ వ్యాప్తంగా మార్పులు వచ్చాయని గ్రామీణ ప్రాంతాలలోనూ స్వయం సహాయక బృందాలుగా మహిళలు ఎదుగుతున్నారన్నారు. కార్యక్రమంలో విశ్రాంత డీన్ నరేంద్రకుమార్ మిశ్ర, విశ్రాంత అధ్యాపకుడు డి.కె.మహంతి పాల్గొని ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.ఎన్.త్రిపాఠి పాల్గొన్నారు. రాజనీతి శాస్త్రం అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు.

# ప్రజా సమస్యలు సాధనే 'రెవిన్యూ సదస్సు'ల ధ్యేయం

చోడవరం : ప్రజా సమస్యల సాధనే ధ్యేయంగా గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు తెలియజేసారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో శుక్రవారం తహశీల్దారు రవి అధ్యక్షతన నిర్వహించిన రెవిన్యూ సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ ఇళ్లు, ఇళ్ల స్థలాలు లేని వారికి మరో విడత సంక్రాంతి లోపుగా భూ పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. మండలంలోని 32 పంచాయితీల్లో సంక్రాంతి కానుకగా పేదలందరకు నూరు శాతం భూ పట్టాలు అందజేస్తామన్నారు. రెవిన్యూ సర్వే నెం.39, సర్వే నెం.35 నర్సరాజు చెర్వు, వెంకన్నపాలెం సర్వే నెం. 432లలో పంచాయితీ ఆక్రమణదారులకు పట్టాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. లక్ష్మీపురం, జన్నవరం డిఫారం గల వారికి ఆన్‌లైన్ చేస్తామని, కొత్తూరు గొర్రెలు, మేకలు పెంపకందార్లకు, గౌరీపట్నం, బెన్నవోలు, జన్నవరం పశువుల పాకలు వేసుకున్న వారికి పట్టాలు అందిస్తామన్నారు.

# రాజకీయ వ్యభిచారి నువ్వా నేనా...

## అమర్‌ను నిలదీసిన సీతారాం




విశాఖపట్నం : ఎన్నికలకొకసారి పార్టీ మారే వైసిపి నేత అమర్ రాజకీయ వ్యభిచారి అవుతాడో లేక అయిదు నెలల క్రితం జనసేనలో చేరి నాటి నుంచి నేటి వరకు పార్టీ కోసం పని చేస్తున్న తాను రాజకీయ వ్యభిచారి అవుతానో జనమే తేల్చి చెబుతారని జనసేన పార్టీ అనకాపల్లి నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం అన్నారు. శుక్రవారం విజెఎఫ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమర్ తాత, తండ్రి ఏ పార్టీలో ఉన్నారో, ఆ తర్వాత అతని తల్లి ఇప్పుడు ఇతను ఏఏ పార్టీల్లోకి మారారో గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పవన్ కళ్యాణ్ అనకాపల్లి పర్యటనకు వచ్చిన సందర్భంలో ఆయనను దగ్గరుండి తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీకి తీసుకెళ్లడమే కాకుండా తమ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో భాగంగా విజయవాడలో ధర్నా చేసిన ఘనత అనకాపల్లి జనసేనకు ఉందన్నారు. అదే వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి అనకాపల్లిలో ప్రజా సంకల్ప యాత్ర చేయడానికి వచ్చినప్పుడు కనీసం ఫ్యాక్టరీకి తీసుకెళ్లలేక పోయారన్నారు. ఆ రోజే అమర్ ఓటమి మొదలయ్యిందన్నారు. పవన్ కళ్యాణ్ ను విమర్శించేందుకు ఏ కోశాన అమర్ కు అర్హత లేదని విమర్శించారు. పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టిన దగ్గర నుంచి నేటి వరకు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం ప్రయోజనాత్మక యాత్రలు చేపడుతూ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. కానీ జగన్మోహన్ రెడ్డి వేల కిలోమీటర్లు పాదయాత్ర చేయడం తప్ప ఎక్కడా ఏ సమస్య పైనా స్పందించడం లేదన్నారు. నాలుగున్నర సంవత్సరాల కాలంలో అధికార పార్టీ అక్రమాలపై నోరు మెదపని అమర్ ఇప్పుడు ఏకంగా పవన్ కళ్యాణ్ గురించి విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. జనసేన పార్టీ తరపున తాను ఇంత వరకూ చేసిన సంక్షేమ కార్యక్రమాలపై స్వేత పత్రం విడుదల చేయడానికి సిద్ధమని, అమర్ కి ఆ దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ఇకన్కైనా స్థాయి మరచి పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేయడం మానుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు డాక్టర్ అశోక్ కుమార్, మండవ రవి, కోన తాతారావు, మైలపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం ఉన్నంత వరకు

# రాష్ట్రాభివృద్ధికి కృషి : అపరాజిత

భువనేశ్వర్ : తన ప్రాణం ఉన్నంత వరకు రాష్ట్రాభివృద్ధికి, ఒడియా ప్రజల వికాసానికి సేవకురాలిగా పనిచేస్తానని భాజపాలో చేరిన ఐఏఎస్ మాజీ అధికారిణి అపరాజితా షడంగి చెప్పారు. దిల్లీలో భాజపా జాతీయ అధ్యక్షుని సమక్షంలో ఆ పార్టీలో చేరిన ఆమె భువనేశ్వర్ చేరుకున్నారు. అక్కడి విమానా శ్రయంలో వద్ద వందలాదిమంది కార్యకర్తలు, నేతలు భాజా భజంత్రీలతో ఆమెకు స్వాగతం పలికారు. కార్యకర్తలు పూలమాలలు వేయడంతోపాటు పూలబొకేలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛమైన రాజకీయం చేయాలని భాజపాలో చేరానన్నారు. అవినీతికి దూరంగా ఉంటూ ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు శ్రమిస్తానని, ప్రజలకు సేవలందించేందుకు రాజకీయ రంగం ఉపకరిస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణకు 11 ఏళ్ల వ్యవధి ఉన్నా రాష్ట్ర ప్రజలకు రాజకీయంగా సేవలందించాలన్న తపనతో ఉద్యోగానికి రాజీనామా చేశానన్నారు. అనంతరం ఆమె విమానాశ్రయం నుంచి నేరుగా లింగరాజ్ ఆలయానికి వెళ్లి స్వామిని దర్శించుకున్నారు. ఈ నెల 27న ఆమె దిల్లీలో భాజపాలో చేరిన సంగతి విదితమే.

సామాజిక న్యాయం & సాధికారత విభాగము
సామాజిక న్యాయం & సాధికారత మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
ప్రతిపాదనకై అభ్యర్ధన
సామాజిక న్యాయం & సాధికారత విభాగము అర్హత సాధించిన సంస్థల నుంచి "ఇతర వెనుకబడిన తరగతుల (ఓబిసిలు) కొరకు ప్రి-మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకపు ఫలితాల అధారిత విశ్లేషణ"పై మూల్యాంకన విశ్లేషణను చేసేందుకు ఇ-టెండరు ఫారంను 10.12.2018న 1500 గం.లలోపు కోరుచున్నారు. వివరాలకై దయచేసి సిపపిల వెబ్‌సైట్: https://eprocure.gov.in/eprocure/app మరియు మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్లు socialjustice.nic.in, nskfdc.nic.in, nbcfdc.nic.in మరియు nsfdc.nic.in లను చూడగలరు. మాన్యువల్ బిడ్లు అగీకరించబడవు.
davp 38101/11/0041/1819

## అత్యంత వైభవంగా సత్యదీక్షలు విరమణ

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారిని ఎంతో ఇతోధిక భక్తితో ఆరాధించేందుకు 27 రోజులు పాటు సత్యదీక్ష పూనిన సత్య దీక్ష పరులు శుక్రవారం దీక్ష విరమణకై సమర్పించే ఇరుముడులు సత్యదీక్ష పరులు వారివారి కుటుంబ సభ్యులతో వచ్చి శ్రీ స్వామివారికి ఇరుముడులు సమర్పించారు.







## గీతం 'వర్సిటీ'పై ఆసియాన్ డవలప్‌మెంట్ బ్యాంక్ ప్రశంస

### పరిశోధనలపై నిపుణుల బృందం బేటీ

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పై ఆసియాన్ డవలప్‌మెంట్ బ్యాంక్ (ఎడిబి) నిపుణుల బృందం శుక్రవారం ప్రశంసల జల్లు కురిపించింది. ఆసియాన్ డవలప్‌మెంట్ బ్యాంక్ (ఎడిబి) ప్రతినిధి బృందం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆహ్వానంపై రాష్ట్రంలో జరుగుతున్న అద్యయన యాత్రలో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని శుక్రవారం సందర్శించింది.

ఎడిబి సీనియర్ సోషల్ సెక్టార్ స్పెషలిస్ట్ ఫూక్ ఎన్ చాంగ్, డాక్టర్ లీచీ నీ, శ్యామ్యూల్ అంగ్, షెల్లీ ఛూ సభ్యులుగా గల బృందం గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, ప్రొ. వైస్ ఛాన్సలర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజుతో పాటు ప్రిన్సిపాల్స్‌తో సమావేశం అయింది.

ఫుడ్ ప్రోసెసింగ్, బయోటెక్నాలజీ, నానోటెక్నాలజీ, ఫార్మశీ రంగంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వివిధ పరిశ్రమలతో కలిసి జరుపుతున్న అధ్యయనాలను తెలుసుకున్న ఎడిబి బృందం అభినందించింది. దేశంలోని ఒడిస్సా, మధ్యప్రదేశ్, మేఘాలయ, మహారాష్ట్రలలో ఎడిబి పలు ప్రాజెక్టులకు సహకారం అందిస్తోందని ఆయన తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్. ప్రసాద రావు మాట్లాడుతూ ఔషధ పరిశ్రమలకు అనుగుణంగా కోర్సులు రూపొందించి నిర్వహిస్తున్నామని, హెచ్‌పిసిఎల్, డిఆర్‌డిఓ, బార్క్, ఆహార ప్రోసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖల సహకారంతో పలు ప్రాజెక్టులు చేపట్టామని వివరించారు.

సమావేశంలో పాల్గొన్న గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మి, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ప్రొఫెసర్ ఎస్.గణపతి, ఇననిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా తమ విభాగాలలో జరుగుతున్న వివిధ అధ్యయనాలను వివరించారు.







## అయ్యప్ప, భవానీ భక్తులకు అన్నదానం

యానాం: పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు స్వగృహంలో స్వామి అయ్యప్ప, భవానీ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం ఎర్రాగార్డెన్స్ లోని ఆయన స్వగృహంలో మంత్రి మల్లాడి ఆయన సతీమణి ఉదయలక్ష్మిలు ప్రత్యేక పూజల అనంతరం యానాం పరిసర ప్రాంతాలనుండి విచ్చేసిన వేలాదిమంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం 11 గంటల నుండి 3 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం జయప్రదంచేసిన భక్తులందరికీ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.






# విజయభాను

## సంపాదకీయం

### జన్యు చికిత్స

చైనాలోని ఒక శాస్త్రవేత్త ఇద్దరు గర్భస్థ శిశువులకు జన్యు సవరణ జరిపినట్టు వెలువడిన వార్త ప్రపంచవ్యాప్తంగా సంచలనాన్ని స ృష్టించింది. హెచ్ఐవీ సోకకుండా నిరోధించడానికి వీలుగా జన్యు సవరణ జరిపినట్టు ఆయన వెల్లడించారు. హె జియాంకుయి అనే ఈ శాస్త్రవేత్త ఎంతో కాలంగా జన్యు సవరణపై పరిశోధనలు జరుపుతున్న మాట నిజమే అయినప్పటికీ, ఇద్దరు శిశువులపై ఈ ప్రక్రియను ప్రయోగించి చూశారా అనే సందేహం ఇంకా నివ ృత్తి కాలేదు. అయినప్పటికీ ఈ జన్యుసవరణ మానవులపై చూపే ప్రభావాలు, దుష్ప్రభావాల తీవ్ర మూలంగా ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తల నుంచి తీవ్ర స్పందన వచ్చింది. చైనా ప్రభుత్వం కూడా వెంటనే ఈ పరిశోధనలను నిలిపివేస్తామని ప్రకటించింది. అంతర్జాతీయ ఒత్తిడి మూలంగా శాస్త్రవేత్త జియాంకుయి కూడా మనుషులపై జన్యు సవరణను నిలిపివేస్తున్నట్టు ప్రకటించక తప్పలేదు. ఇటీవలికాలంలో క ృత్రిమ మేధ, యంత్ర మానవులు, జన్యుమార్పిడి వంటి అనేక రంగాలలో పరిశోధనలు సాగుతున్నాయి. ఈ పరిశోధనలు మానవాళి జీవన విధానాలను భారీగా మార్చే అవకాశాలు ఉన్నాయి. ఈ కొత్తసాంకేతిక పరిజ్ఞానాన్ని మానవాళి సంక్షేమానికే కాకుండా, వినాశనానికి కూడా ఉపయోగించుకోవచ్చుననేదే ఆందోళనకు కారణం. తాజా జన్యు సవరణను క్రిస్పర్ కాస్9 అనే ప్రక్రియ ద్వారా జరిపినట్టు చైనా శాస్త్రవేత్త చెప్పుకుంటున్నారు. క్రిస్పర్ అనేది జీవ విధానం ద్వారానే డీఎన్ఏను మార్చే ప్రక్రియ. వైరస్ సోకినప్పుడు బ్యాక్టీరియా ఏ విధంగా కాపాడుకుంటుందనే విషయమై పరిశోధన చేస్తున్న జెనిఫర్ డైడ్నా అనే శాస్త్రవేత్త 2012లో దీనిని కనుగొన్నారు. దాడికి గురైన బ్యాక్టీరియా ఒక రకమైన జన్యుపదార్థాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఈ పదార్థం కాస్9 అనే ప్రొటీన్‌తో కలిసి వైరస్‌ను డీఎన్ఏను విడగొట్టి నిశ్చేతనం చేస్తుంది. ఈ కొత్త విధానాన్ని కనుక్కోవడంతో జన్యు పరిశోధనలో విప్లవాత్మక మార్పు చోటుచేసుకున్నది. శాస్త్రవేత్తలు ఇదే ప్రక్రియను ఉపయోగించి జన్యువును సవరించడం, తొలిగించడం, కొత్త ది ప్రవేశపెట్టడం వంటివి చేస్తున్నారు. కోట్లాది రసాయన మిశ్రమాలతో కూడుకున్న జన్యు సంకేతాలను సులువుగా పరిశీలించి, సూక్ష్మమార్పులు చేయడం సాధారణమైపోయింది. గతంలోనూ ఒకటి రెండు జన్యుసవరణ ప్రక్రియలను శాస్త్రవేత్తలు ఉపయోగిస్తున్నారు. లండన్‌లో ఒక ప్రక్రియ ద్వారా క్యాన్సర్‌ను అరికట్టడం సాధ్యమైంది. ఎయిడ్స్‌కు చికిత్స చేయడంలో కూడా కొంత ముందడుగు పడ్డది. ఇతర వ్యాధుల విషయంలోనూ పరిశోధన సాగుతున్నది. అయితే ఈ క్రిస్పర్ అత్యంత సులభమైన, చౌకైన ప్రక్రియ. దీంతో వ ృక్ష జంతుజాలంతో సహా అన్ని రకాల పరిశోధనలకు ఈ ప్రక్రి య ఊతం ఇచ్చింది. ప్రపంచవ్యాప్తంగా జీవసాంకేతిక పరిశోధనశాలలు ఈ ప్రయోగాలు సాగిస్తున్నాయి. మానవులకు సంబంధించి అయితే, వంశపారం పర్యంగా వచ్చే జన్యుపరమైన వ్యాధులకు చికిత్స దీని ద్వారా లభిస్తుందనే అభిప్రాయం ఉన్నది. క్యాన్సర్ వంటి వ్యాధులకు కూడా చికిత్స సాధ్యమనే భావిస్తున్నారు. భవిష్యత్తులో జన్యు చికిత్స ప్రాముఖ్యం పెరుగుతుంది కనుక, క్రిస్పర్ ప్రక్రియ పేటెంట్‌పై ఇప్పటికే న్యాయపోరాటం మొదలైంది. ఈ పోరాటంతో సంబంధం లేకుండానే ప్రపంచవ్యాప్తంగా ప్రయోగాలు కూడా సాగుతున్నాయి. జన్యు చికిత్స విజయవంతమై, పేటెంట్ పొందితే కనకవర్షం కురిసినట్టేననే ఆశ కంపెనీలకు ఉన్నది. జన్యు మార్పిడి పరిశోధనలు ఇప్పటికే మొక్కలలో, జంతువులలో సాగుతున్నది. సంతాన సాఫల్యం కోసం వచ్చే జంటల ద్వారా లభించిన పిండాలపై కూడా పరిశోధనలు సాగుతున్నా యి. అయితే ఏ పిండాలనైతే గర్భధారణకు ఉపయోగించకుండా పడేస్తారో వాటిపైనే ప్రయోగా లు సాగుతున్నాయి. కానీ బతికేవారిపై మాత్రం జరుపడం లేదు. భయాందోళనలు, నమ్మకాల కారణంగా శాస్త్ర పురోభివ ృద్ధిని అడ్డుకోవడం తగదు. అయితే ఈ ప్రయోగాలకు సంబంధించిన భయాందోళనలను కొట్టివేయలేము. తాజా జన్యుసవరణపై దాదాపు నూటా ఇరవై మంది శాస్త్రవేత్తలు కలిసికట్టుగా ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం. శాస్త్రవిజ్ఞానం వ్యాపార సంస్థల చేతిలో చిక్కి వెర్రితలలు వేస్తుందనేదే శాస్త్రవేత్తల ఆందోళనకు కారణం. ప్రపంచంలో ఆకలిని తీర్చడానికి మొక్కలపై జన్యు పరిశోధనలను సమర్థించుకుంటున్నారు. కానీ ఆహార సమస్యను సరైన సామాజిక, పరిపాలనా విధానాల ద్వారా పరిష్కరించగలమే తప్ప, శాస్త్ర పరిశోధనల ద్వారా కాదు. వరిలో పంది జన్యువును చేర్చడం వంటి విక ృత పోకడలు పెరిగిపోతున్నాయి. కీటకాలను తట్టుకునే శక్తి జన్యుమార్పిడి విత్తనాలకు ఉంటుందనే ప్రచారం సాగుతున్నది.

## డర్బన్‌లో జరిగిన కరాటే పోటీలో
# విశాఖ వాసులకు పతకాల పంట

విశాఖపట్నం: నంబర్ 29 నుండి డిసెంబర్ 2వ తేదీ వరకు సౌత్ ఆఫ్రికా డర్బన్ పట్నంలో జరిగిన 9వ కామన్‌వెల్త్ క్రీడలలో, భారతీయ కరాటే అసోసియేషన్ నుండి కరాటే క్రీడాకారులు పాల్గొనగా అందులో ఆంధ్రప్రదేశ్ వాడో-ర్యూ కరాటే-డీకు చెందిన కెఎంఎస్ ఆశిష్ నాయుడు 32 కిలోల విభాగంలో పాల్గొని వెండి పతకాన్ని, గొర్లె సిరి 30 కిలోల బాలికల విభాగంలో పాల్గొని రజత పతకాన్ని కైవశం చేసుకున్నారని అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ బొగ్గ శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. కింగ్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ (డోజో) అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ బొగ్గ శ్రీను, సంస్థ చీఫ్ మరియు ప్రెసిడెంట్ సిహెచ్ శ్రీనివాసరావు, సెక్రటరీ జి. గోపాలరావు, జాయింట్ సెక్రటరీ జివిసిహెచ్ఎన్ మూర్తిలతోపాటు తల్లిదండ్రులు మరియు బంధుమిత్రులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.




# నగర వైకాపాకు ఎదురుదెబ్బ

### రాజీనామా చేసిన ఉషాకిరణ్ .. మహిళా విభాగం నిస్తేజం



విశాఖ సిటీ: మహా విశాఖ నగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి రోజురోజుకూ దయనీయంగా మారుతోంది. అధినేత ఆశయ సధన కోసం పని చేస్తామన్న నాయకులు కుటిల రాజకీయాలతో, గ్రూపుల గొడవలతో, ఆధిపత్య పోరుతో పార్టీ అభివృద్ధి పరిస్థితులను రోజురోజుకూ దిగజారుస్తున్నారు. రాజన్న ఆశయ సాధన కోసం పార్టీ స్థాపించిన నాటి నుండి జగనన్నకు తోడుగా ఉంటూ కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ రాత్రనక, పగలనక పార్టీ అభివృద్ధి కొరకు పాటుపడిన సీనియర్ నాయకులను పక్కన పెడుతూ వారికి కనీస గుర్తింపును కూడా లేకుండా చేస్తున్న నగర నాయకత్వంపై పలువురు బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే సుదీర్ఘకాలం పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మహిళా నేతగా ఎన్నో పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ నగర మహిళా అధ్యక్షురాలిగా, ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్తగా, రాష్ట్ర కమిటీ సెక్రటరీగా పార్టీలో కీలకంగా పలు పదవులను అలంకరించిన సీనియర్ నేత పసుపులేటి ఉషాకిరణ్ వైఎస్ఆర్ పార్టీకి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని స్వయంగా పార్టీ అధిష్ఠానానికి ఉషాకిరణ్ అందజేశారు. ఉషాకిరణ్ రాజీనామాతో నగర మహిళా విభాగంలో నిస్తేజం అలుముకుంది. సుదీర్ఘకాలంపాటు పార్టీ అభివృద్ధికి సేవలందించిన ఉషాకిరణ్ పట్ల పార్టీ తీరును పలువురు మహిళా నేతలు వ్యతిరేకిస్తున్నారు. మహిళా పక్షపాతిగా పేరుగాంచిన వైఎస్ఆర్ పార్టీలో మహిళలకు తగిన గుర్తింపు లేకపోవడం శోయనీమంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలి

### -- గ్యాస్ట్రో అండ్ లివర్ నిపుణుల పర్యవేక్షణలో తనిఖీలు
### -- 2వ తేదీ ఆదివారం మాధవధార ఉడా కమ్యూనిటీ హాల్ వేదికగా..



మురళీనగర్: స్థానిక మురళీనగర్, మాధవధార వెలమ సంక్షేమ సంఘం వారు మరియు ప్రముఖ సంఘ సేవకుడు, వ్యాపారవేత్త బోకం శ్రీనివాస్ సౌజన్యంతో మాధవధార ఉడా కాలనీ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సహకారంతో ఉచిత గ్యాస్ట్రో అండ్ లివర్ వైద్య శిబిరాన్ని ఆదివారం (2వ తేదీ) మాధవధార ఉడా కమ్యూనిటీ హాలులో నిర్వహిస్తున్నట్లు బోకం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ వైద్య గ్యాస్ట్రో అండ్ లివర్ నిపుణుల పర్యవేక్షణలో ఈ శిబిరం నిర్వహించబడునని పేర్కొన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎల్ఆర్ఎస్ గిరినాథ్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, ఇంఛార్జి హెచ్ఓడి (కెజిహెచ్) మరియు శ్రీ సూర్య గ్యాస్ట్రో మరియు లివర్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బోకం శ్రీనివాస్ తెలియజేశారు. కనుక మాధవధార, మురళీనగర్, కళింగనగర్, అంబేద్కర్ కాలనీ మరియు సమీప ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. మరిన్ని వివరాల కొరకు పాసల సూర్యనారాయణ, సెల్ నెం. 9949657734రు సంప్రదించవలెనని బోకం శ్రీనివాస్ తెలియజేశారు.

## టైంస్కేల్, 28 రోజుల ఉద్యోగులకు
# పూర్తిస్థాయిలో ఉద్యోగ బధ్రత కల్పించాలి

### కనీస వేతనాలు అందించాలి .. ఉద్యోగులకు పెరుగుతున్న వివిధ సంఘాల మద్దతు



ఆంధ్ర విశ్వకళాపరిషత్ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న 28 రోజులు, టైం స్కేల్ ఉద్యోగులకు శాస్వత ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఉద్యోగులు చేస్తున్న నిరసనలు, దీక్షలు నాలుగోరోజు కొనసాగాయి. ఏయూ పరిపాలనా భవనం వద్ద ఉదయం 10 గంటల నుంచి నిరసనలు కొనసాగాయి. పెద్దసంఖ్యలో ఉద్యోగులు పాల్గొని తమ న్యాయబద్ధమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. ఏయూ పరిపాలనా భవనం ఎదురుగా ఏయూజేఏసి అధ్యక్షుడు డాక్టర్ జి.రవికుమార్ అధ్వర్యంలో ఉద్యోగులంతా ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ వర్సిటీ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనాలు అందించాలన్నారు. ఆర్గనైజంగ్ సెక్రటరీ ఇ.లక్ష్మణ రావు, జాయింట్ సెక్రటరీలు ఎస్.కె ఫరీద్‌లు మాట్లాడుతూ సమస్య పరిష్కరించని పక్షంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు.

**పలువురు సంఘీభావం...**

జేఏసీ దేక్ష శిబిరాన్ని ఎమ్మెల్సీ పి.వి.ఎన్ మాధవ్ సందర్శించారు. ఉద్యోగులకు కనీస వేతనం అందించాని నిబంధన ఉందని, అదే కానీ నేటి వరకు ఇవి ఎందుకు అమలు కాలేదో ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. దీనిపై తాను చొరవ తీసుకుని పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు.

వైఎస్ఆర్‌సిపి పార్లమెంటరీ విశాఖ నియోజకవర్గ సమన్వయకర్త ఎం.వి.వి సత్యనారాయణ దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఉద్యోగుల పోరాటానికి తన సంఘీభావం తెలిపారు. సమ్మెకు తాను పూర్తిగా సహకారం అందిస్తామని, డిసెంబర్ 7 నుంచి తలపెట్టిన సమ్మెకు తాను సంపూర్ణ మద్దతును అందిస్తానని ప్రకటించారు.

జనసే పార్టీ నాయకులు డాక్టర్ జి. ఆశోక్ కుమార్, కోన తాతారావులు దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఉద్యోగుల సమస్యలపై తమకు అవగాహన ఉందని, దీనిని తమ నాయకుని దృష్టికి తీసుకువెళతామన్నారు.

కార్యక్రమంలో జేఏసీ కార్యదర్శి కె.అప్పారావు, ఆర్గనైజంగ్ సెక్రటరీ ఇ.లక్ష్మణ రావు, వర్కింగ్ సెక్రటరీ సి.హెచ్.ఎన్ సత్యనారాయణ, జాయింగ్ సెట్రకీ ఎస్.కె ఫరీద్, మొల్లి అప్పలరాజు తదితరులు ప్రసంగించారు.

## శతశాతం బయోమెట్రిక్
# నమోదు లక్ష్యం కావాలి

### జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: శానిటరీ సిబ్బందికి శతశాతం బయోమెట్రిక్ నమోదు లక్ష్యం కావాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. మూడవజోన్ 19వ వార్డు కార్యాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు.

ఈ సందర్భంగా అందరు పారిశుధ్య కార్మికులు ఐరిస్ నమోదు చేసుకోవాలని కోరారు. తొలుత హాజరు పట్టీని పరిశిలించి 8 మంది గైర్హాజరైనట్లు గుర్తించారు. ఇర్రెగ్యులర్ మరియు యాబ్‌సెంటీలకు మెమోలు జారీ చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్‌ను ఆదేశించారు. తడి-పొడి చెత్తను గృహస్తులు వేరువేరుగా కార్మికులకు అందజేసేలా ప్రజలను చైతన్యవంతంచేయాలని కోరారు. బయోమెట్రిక్ ద్వారా సక్రమంగా, సమర్థవంతంగా పారిశుధ్యం నిర్వహణకు దోహదపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఖచ్చితమైన సమఖ్య రావాలంటే రిటైర్డ్, డెత్‌ల వివరాలను తొలగించాలని పేర్కొన్నారు. ప్రజలకు ఉత్తమ సేవలందించాలని, నగర పరిశుభ్రతలో రాజీ పడవద్దని హితవు పలికారు.

# రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభం



యానాం: పుదుచ్చేరి, రాష్ట్రస్థాయి స్కూల్ గేఎమ్స్ క్రీడాపోటీలను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు ప్రారంభించారు. శుక్రవారం ఉదయం డాక్టర్ వైఎస్ఆర్ ఇంటర్నేషనల్ ఇండోర్ స్టేడియంలో విద్యాశాఖ ఏర్పాటు చేసిన స్కూల్ గేమ్స్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మూడు రంగుల బెలున్సు ఎగుర వేసి నవోదయ విద్యార్థులు బ్యాండ్ వాయిద్యాలతో మార్చ్‌ఫాస్ట్ చేసి అతిథులకు గౌరవ వందనంచేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. పుదుచ్చేరి, కారైకాల్, మాహే, యానాం ప్రాంతాలకు చెందిన సుమారు 400 మంది క్రీడాకారులు, వివిధ విభాగాలలో జూనియర్, సీనియర్ బాస్కెట్ బాల్, వాలీబాల్, టేబుల్‌టెన్నీస్, చందరంగ పోటీలు క్రీడాకారుల మధ్య హోరాహోరీగా సాగాయి. ఈ పోటీలను మంత్రి మల్లాడి పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, ఎస్‌పి నితిన్‌గోహల్, విద్యాశాఖాధికారి కాలే సాయినాధ్, ప్రజాపనుల శాఖ ఇఇ రామదాస్, స్పోర్ట్స్ యూత్ సర్వీసెస్ ప్యూటీ డైరెక్టర్ లెనిన్ రాజ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్. భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్ మెంట్ ఇనిస్టిట్యూట్ ద్వారా
## ఐటీ పరిశ్రమలో ఉద్యోగాలు



విశాఖపట్నం: విశాఖలో నెలకొల్పిన వివిధ ఐటీ ఆధారిత కంపెనీలలో ఉద్యోగాల కొరకు ప్రత్యేక శిక్షణనిచ్చి అందరికీ ఉపాధి కల్పన కల్పించే విధంగా ఆరిలోవలో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ వారు నెలకొల్పిన స్కిల్ డెవలప్ మెంట్ ఇనిస్టిట్యూట్ ప్రశంశనీయమైన కృషి చేస్తోందని పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కంభం పాటి హరిబాబు అన్నారు. శుక్రవారంనాడు సాయంత్రం తన కార్యాలయంలో ఎస్డీఐ ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులకు నియామక పత్రాల ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ పరిశ్రమలో 18 వేలకుమించి వుద్యోగాలు వున్నా సరైన దృక్పథం కలిగిన వారి కొరత వుండడం గమనించి వివిధ విశ్వవిద్యాల యాలు, శిక్షణా కేంద్రాల ప్రతినిధులతో చర్చలు జరిపామని, అయితే ముందుగా స్కిల్ డెవలప్ మెంట్ ఇనిస్టిట్యూట్ మొట్టమొదటి బ్యాచ్‌ను సిద్ధం చేసి విశాఖలోనే అందరికి ఉద్యోగం కల్పించడం, మరెందరో ఆశావహులకు మార్గ దర్శి కావడం ఆనందదాయకమని కొనియాడా రు. ఐటీ పరిశ్రమ తరపున సింబయాసిస్ సంస్థ సీ.ఈ.వో నరేష్‌కుమార్ మరియు ఎస్డీఐ కార్య దర్శి నగేష్‌లు అవగాహనా ఒప్పందాలు చేసుకు ని తమ సహకారానికి సంసిద్ధత వ్యక్తపరచారు. ఒక్కొక్కరికి సుమారు రూ. 25 వేలు ఖర్చును భరిస్తూ 45 రోజుల పాటు ఉచితశిక్షణతో విశాఖలోనే ఉద్యోగావకాశం కల్పించడంలో కృషి చేస్తున్న ఎంపీ హరిబాబు కు, నరేష్ కుమార్‌కు నగేష్ కృతజ్ఞతలు తెలియజేసి ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవాలని అభిలషించారు. కార్యక్రమంలో 50 మంది సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు.

## పుట్టినరోజున సేవాకార్యక్రమాలు అభినందనీయయం



అచ్యుతాపురం :పుట్టినరోజు సందర్భంగా సేవాకార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని జనసేనపార్టీ జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు శెట్టి చిరంజీవి అన్నారు. శుక్రవారం జనసేనపార్టీ ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకమిటీ సభ్యులు మాడెం సూరిఅప్పారావు కుమారుడు అజేయ్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు టవల్స్ ,పెన్నులు పంపిణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు చోడిపల్లి ప్రసాద్, మేరుగు ప్రవీణ్ కుమార్, మేరుగు రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

### ఓట్లు నమోదు విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి :ఆర్డీవో

నర్సీపట్నం : ఓటు హక్కు నమోదు విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆర్ డి ఓ విశ్వేశ్వరరావు కోరారు శుక్రవారం గబ్బాడ గ్రామ దర్శిని కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు అనంతరం గ్రామంలో డూప్లికేట్ నోట్లు ఓట్లు విషయమై బూత్ లెవెల్ అధికారులైన పంచాయతీ కార్యదర్శి వీఆర్వో లతో గ్రామంలో విచారణ చేపట్టారు ఎంపీడీవో జయ మాధవి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు అనంతరం గ్రామస్తులు ఎటువంటి ఫిర్యాదు చేయకపోవడంతో 12 గంటలకి గ్రామదర్శిని కార్యక్రమాన్ని ముగించారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నేడు ర్యాలీ

విశాఖపట్నం : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 1వతేదీ (నేడు) ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.తిరుపతిరావు అన్నారు. శుక్రవారం డిఎం అండ్‌హెచ్‌వో కార్యాలయంలో విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని ఒక కొత్త నినాదం, ఆశయంతో జరుపుకుంటున్నామన్నారు. హెచ్‌ఐవి సోకిన గర్భిణీలకు ప్రత్యేకంగా వైద్యసేవలను అందించడంతో పాటు పుట్టబోయే శిశువులకు ఈ వ్యాధి సోకకుండా తగిన మందులను అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 21 పరీక్షా కేంద్రాలు, రెండు సంచార పరీక్షా కేంద్రాలు ఉన్నాయని, అన్ని ఆరోగ్య కేంద్రాలరలో రక్త పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం 9 గంటలకు జివియంసి గాంధీవిగ్రహం నుండి ర్యాలీ బయలుదేరి ఏయూ అంబేద్కర్ అసెంబ్లీ హాలు వరకు కొనసాగి అక్కడ సమావేశం జరుగుతుందన్నారు.

ప్రజల ఆరోగ్య భద్రత మాతాశిశు సంరక్షణ ధ్యేయంగా పలకరింపు-2 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా డిసెంబర్ 1 నుండి 31వతేదీ వరకు వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో కన్నా పట్టణ ప్రాంతాలలో స్వైన్‌ఫ్లూ కేసులు ఎక్కువుగా నమోదవుతున్నాయన్నారు. స్వైన్‌ఫ్లూ పరీక్షలకు సంబంధించి జిల్లాలో 12 సెంటర్లు వున్నాయన్నారు. విలేకర్ల సమావేశంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణాధికారి డా.రమేష్ పాల్గొన్నారు.



# గ్రామదర్శిని -గ్రామవికాసం

## పూడిమడకలో పంచకర్ల



అచ్యుతాపురం : మత్స్యకార గ్రామమైన పూడిమడకలో గ్రామ దర్శిని -గ్రామవికాసం కార్యక్రమంలో శుక్రవారం యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు లాలం భాస్కరరావు, ఎంపీపీ రాజన రమేష్ బాబు, వైస్ ఎంపీపీ ఉమ్మడి కాసులమ్మ అప్పారావు, జడ్పీటీసీ జనపరెడ్డి శ్రీనివాసరావు ,మాజీ సర్పంచ్ మేరుగు కొండమ్మ బాబునాయుడు ,టిడిపి నాయకులు గంగిరి రాజు ,పొన్నమల్ల కొండబాబు , ఉమ్మడి జగన్, వాసుపల్లి అప్పారావు అదిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# శతశాతం బయోమెట్రిక్ నమోదు లక్ష్యం కావాలి

## - కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం : శానిటరీ సిబ్బందికి శతశాతం బయోమెట్రిక్ నమోదు లక్ష్యం కావాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. మూడవజోన్ 19 వ వార్డు కార్యాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అందరు పారిశుధ్య కార్మికులు ఐరిస్ నమోదు చేసుకోవాలని కోరారు. తొలుత హాజరు పట్టీని పరిశీలించి 8 మంది గైర్హాజరైనట్లు గుర్తించారు. ఇర్రెగ్యులర్ మరియు యాబ్‌సెంటీలకు మెమోలు జారీ చేసి తదుపరి చర్యలు తీసుకోగజవాలని సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్‌ను ఆదేశించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు సరఫరా చేసిన ఏప్రాన్ మరియు గ్లోవుజ్‌లను పరిశీలించారు. తడి-పొడి చెత్తను గృహస్తులు వేరువేరుగా కార్మికులకు అందజేసేలా ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. చెత్తను వేరుచేసి ఇవ్వని గృహాలకు, అపార్ట్‌మెంట్లకు త్రాగునీటి సరఫరా నిలిపి వేయాలని ఆదేశించారు. బయోమెట్రిక్ ద్వారా సక్రమంగా, సమర్థవంతంగా పారిశుధ్యం నిర్వహణకు దోహదపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతి వార్డులో పనిచేస్తున్న కార్మికులు, సిబ్బంది సంఖ్య, వివరాలు ఖరారైతే స్పష్టత వస్తుందని పేర్కొన్నారు. ఎంతమంది కార్మికులున్నారు. ఎంతమంది విధులకు హాజరవుతున్నారు, ఇంకా అదనంగా ఎంతమంది కార్మికులు అవసరమవుతారనే అంశంపై బయోమెట్రిక్ ఐరిస్ నమోదు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఖచ్చితమైన సమఖ్య రావాలంటే రిటైర్డ్, డెత్‌ల వివరాలను తోల గించాలని పేర్కొన్నారు. అదేవిధంగా కాలనీ వాసుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఫాగింగ్ మరియు స్ప్రేయింగ్‌ను కొనసాగించాలని పేర్కొన్నారు. ప్రజలకు ఉత్తమ సేవలందించాలని, నగర పరిశుభ్రతలో రాజీ పడవద్దని హితవు పలికారు. పర్యటనలో జోనల్ కమిషనర్ చిట్టిబాబు, సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్, ఏ.యం.ఓ హెచ్ డా.సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవర్గ యవజన నాయకుడిగా నంబాల ఈశ్వర్‌రావు నియామకం



విశాఖపట్నం : కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవర్గ యవజన నాయకుడిగా నియమితులైన నంబాల ఈశ్వర్‌రావుని ఈ సందర్భంగా శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సనపల చంద్రమౌళి 39వ వార్డ్ మాధవధార లో గల మౌళి క్యాజిల్స్ లో అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేస్తే పార్టీ గుర్తింపు వస్తుందని అన్నారు. పార్టీలో చేరిన కొద్ది కాలంలోనే ఆయనకు పార్టీ పదవి రావటం ఎంతో హర్షించదగా విషయం అని అన్నారు ఈ సందర్భంగా నంబాల ఈశ్వర్ రావు మాట్లాడుతూ తమకు ఉత్తర నియోజకవర్గం యువజన నాయకుడిగా నియమించిన రాష్ట్ర కార్యదర్శి సనపల చంద్రమౌళి, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజుతో పాటు పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా యువతకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ యువకులు సిహెచ్.శివాజీ, కె.జగదీష్, పి.మణి, కె.మణి, సిహెచ్.కిరణ్, బి.ఈశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత జీవితం సంతోషంగా, ఆనందంగా సాగాలి

## - అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి

విశాఖపట్నం : విశ్రాంత జీవితం సంతోషంగా, ఆనందంగా కొనసాగాలని జివియంసి అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం ఆయన రిటైరైన ఉద్యోగులను నాలుగవజోన్ వర్క్‌ఇన్‌స్పెక్టర్ జి.రాజారావు, ఆరవజోన్ పంప్ హౌస్ క్లీనర్ బి.అప్పారావు, 5వ జోన్ పి.హెచ్ వర్కర్ జి.నరశింహులును సన్మానించారు. జివియంసిలో పనిచేసి ఆనందంగా రిటైర్ అవడం కూడా ఒక అదృష్టంగా పేర్కొన్నారు. రిటైర్ మెంట్ బెనిఫిట్స్‌ను కూడా అందజేయడం జరుగు తుందని తెలిపారు. కార్యక్రమంలో సన్నీ, జగన్, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# బీజేపీ పశ్చిమ కన్వీనర్‌గా బుద్ధా చంద్రశేఖర్

కంచరపాలెం : భారతీయ జనతా పార్టీ పశ్చిమ నియోజకవర్గం కన్వీనర్ గా గోపాలపట్నం ప్రాంతానికి చెందిన బుద్ధా చంద్రశేఖర్ నియమతులయ్యారు.ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ నియామకపత్రాలు అందజేసినట్టు చంద్రశేఖర్ పేర్కొన్నారు .బిసి ( గవర )సామాజిక వర్గానికి చెందిన ఆయన గతంలో పార్టీలో పలు కీలకమైన స్థానాల్లో పనిచేశారు .ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ,నాలుగు రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఢిల్లీ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ ఎనాలసిస్ గా వ్యవహరించారు .తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి అవగాహన కల్పించే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణకు, ఎంపీ హరిబాబు, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకు, సీనియర్ నాయకులు పివి చలపతిరావుకు, దొరబాబు, సాగి కాశీవిశ్వనాథ రాజులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మధ్యాహ్న భోజన పథకంలో ప్రైవేటు సంస్థల ప్రమేయం వద్దు

## - మహిళ కార్మికుల అక్రమ కేసులు, అరెస్టులు ఖండించండి



తహశీల్దారు కార్యాలయం వద్ద రిలే దీక్షలు చేస్తున్న ఎం.డి.ఎం. మహిళలు

చోడవరం : మధ్యాహ్న భోజన పథకంలో ప్రైవేటు సంస్థల ప్రమేయంతో మహిళ కార్మికుల పొట్ట కొట్టవద్దని, మహిళలపై అక్రమ కేసులు, అరెస్టులను ఖండిస్తూ కార్మిక సంఘం తహశీల్దారు కార్యాలయం వద్ద చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారం నాటికి రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మహిళ సంఘం (ఐద్వా) జిల్లా నాయకురాలు బి.ప్రభావతి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు శుచిగా, శుభ్రంగా పౌష్టికాహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని గతంలో మాదిరిగానే నిర్వహించాల్సిందిగా వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ పథకాన్ని "నవ ప్రయాస్ (ఆర్.ఎస్.ఎస్)" కు అప్పగించి ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారన్నారు. ప్రైవేటు సంస్థల వారు ఉదయం తయారు చేసిన వంటకాలు మధ్యాహ్నం పాఠశాలలకు సరఫరా చేస్తుండటంతో పాచిపట్టి, తినడానికి వీలు లేకుండా ఉన్నాయని విద్యార్థులు ఆరోపిస్తున్నట్లు తెలియజేసారు. పాలకులు, అధికారులు తమ స్వార్థ ప్రయోజనాలతో విద్యార్థులకు అందాల్సిన పౌష్టికాహారాన్ని దెబ్బతీస్తున్నారన్నారు. దీనిపై శాంతియుతంగా మహిళ కార్మికులు తమ నిరశనలను తెలియజేస్తుంటే చోడవరం సర్కిల్ ఇన్సపెక్టర్ ఆఫ్ పోలీస్ కార్మికులపై దౌర్జన్యానికి దిగి, అంతటితో ఆగకుండా అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. బాధ్యత గల ప్రభుత్వ అధికారులు, అధికార పార్టీ నాయకులకు, పాలకులకు తొత్తుల్లా వ్యవహరిస్తున్నారని వారు దుయ్యబట్టారు. మహిళలపైన, కార్మికులపై పోలీస్ జులుం నశించాల్సిందిగా వారు డిమాండ్ చేస్తున్నారు. బాబు వస్తే జాబు వస్తుందని ఎన్నికల ముందు ప్రచారం చేసి, అందలమెక్కిన అధికార టిడిపి నాయకులు, ఒక్కో జాబు ఊడదీసి, ప్రైవేటు పరం చేసి పబ్బం గడుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గూనూరు వరలక్ష్మి, బుచ్చి రాజమ్మ, బంటు ఫాల్గుణ, డి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి టీడిపితోనే సాధ్యం

## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జడ్పిటిసి పైలా



వరవాడ:రాష్ట్ర అభివృద్ధి ఒక్కటిడివితోనే సాధ్యపడుతుందని జిల్లాప్రాదేశిక సభ్యులు పైల జగన్నాథ రావు అన్నారు. శుక్రవారము పరవాడ మండలము తాణాంగ్రామంలో జరిగిన టిడిపి సభ్యుత్వ నమోదుకార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగాహజరై అతను చేతులుమీదగా సభ్యుత్వ నమోదుకార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరము అయన మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలుఅన్ని ప్రతిపేదవాడుకి అందజేయ డములో టిడిపి ముందుంటుందని అన్నారు. అన్ని రంగాలు వారిని ప్రోత్సహిస్తూ రాష్ట్రన్ని అబివృద్ధిపధంవైపు నడిపించే ఘనత ఒక్క చంద్రబాబు నాయుడుకే దక్కిందనిఅన్నారు.ఈకార్యక్రమంలో ఎఫ్ సిఐ మెంబర్ పైల సన్యాశిరాజు, జిల్లాటిఎన్ టియుసి జనరల్ సెక్రట్యరీ రొంగలిగోపాలకృష్ణ ,డిఎమ్ ఎల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్నహుండీ లెక్కింపు 79లక్షల 85వేలు ఆదాయం

సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామి వారి హుండీ లెక్కింపు సింహగిరిపై శుక్రవారం దేవస్థానం అధికారులు చేపట్టారు భక్తులు 18రోజులుకు గాను 79లక్షల 85 వేలు రూపాయలు నగదురూపంలో చేకూరగా బంగారం 0.079. 800 గ్రాములు వెండి 5.250.000 కేజీ లు విదేశీ కరెన్సీ యూ ఎస్ 47డాలర్లు బాంక్ అఫ్ మలేషియా 32 ఆర్ ఎం సింగపూర్ 2డాలర్లు కతర్ 205 రియాధ్స్ చేకూరాయి అలాగె అప్పన్న సోదరి అయినటువంటి కొండ దిగువ పైడిమాంబ ఆలయంలో 4 లక్షల 54వేళ రూపాయలు హుండి ద్వారా సమకురాయి ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది మరియు స్వచ్ఛంద సేవకులు తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రీయ పద్ధతులలో కూరగాయ రైతులకు అవగాహన



సబ్బవరం : మండలంలోని ఆరిపాక బంగారమ్మ పాలెంలో సేంద్రియ పద్ధతులలో గ్రామ రైతులకు శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ మాధవీలత రైతులకు సమగ్ర సస్యరక్షణా విధానాలపై విపులంగా అవగాహన కల్పించారు. ఏ రకమైన పురుగు మందులు పిచికారి చేయకుండానే అనేక రకాల పురుగులను, తెగుళ్ళను నియంత్రించే పసుపు, నీలం, జిగురు అట్లలు, వేపనూనె పిచికారి వినియోగంపై రైతులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం ఉద్యానశాఖవారు రాయితీపై పరికరాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ డైరీ డైరక్టర్ శరగడం శంకరరావు, ఎంపీటీసీ దొడ్డి సూర్యప్రకాష్, జి.రాధిక, సుబ్రమణ్యం, అభ్యుదయ రైతులు శరగడం అప్పలనాయుడు, దాడి అప్పారావు, సరోజ, స్వప్న, దీపిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్లు పంపిణీ



అనకాపల్లి: .పట్టణంలో ఎన్టీఆర్ మార్కెట్‌యార్డ్‌లో ఆదరణ 2 పథకం లబ్దిదారులకు స్దానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ చేతులుమీదుగా మహిళలకు కుట్టు మిషన్లు అందజేసారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళా పక్షపాతి అని, మహిళలు అందరూ ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశ్యంతో కుట్టు మిషన్లు ఇవ్వడం జరుగుతుందని, అన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర, కొణతాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.





## దీక్ష విరమించిన కాంట్రాక్టర్లు




విశాఖపట్నం: గత పదిహేను రోజులుగా పనులు నిలిపివేసి మరియు 23వ తేదీ నుండి రిలేనిరాహార దీక్ష చేస్తున్న కాంట్రాక్టర్లు శుక్రవారంనాడు విరమించి శనివారం నుండి పనులుచేపట్టనున్నారు. ముఖ్య డిమాండు అయిన జిఎస్‌టి రేట్లు నిర్ణయించే వరకు జిఓ 381 జివిఎంసికి కూడా వర్తింపచేస్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ కరికల వలవన్ హామీ ఇచ్చారు. జివిఎంసి పరిధిలో ఉన్న ఎమ్మెల్యేల తరపున ఈ నెల 3వ తేదీన జరగబోయే కేబినెట్ మిటింగ్‌లో పెట్టామని, తప్పకుండా ఈ జిఓను విడుదల చేస్తామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు దీక్షా శిబిరం వద్ద హామీ ఇచ్చారు. అలగే గత సంవత్సర కాలం నుండి విడుదలకాని అన్ని గ్రాంటు బిల్లులు సిఎఫ్ఎంఎస్ ద్వారా విడుదల చేస్తామని కమిషనర్ హరినారాయణ్ హామీ ఇచ్చారు. ముఖ్యంగా జిఓ 94 కూడా అమలు జరుపుతామని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నారాయణ రెడ్డి, అధ్యక్షులు వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి గొంప చంద్రమౌళి, కన్వీనర్ రాజాన వెంకటరావు, ఉపాధ్యక్షులు రంధి సాదూరావు, వీరభద్రరావు, జాయింట్ సెక్రటరీ, పి.వి. సత్యం, కె. నారాయణరావు, ఎడ్వేజర్లు పి.ఎస్. ప్రసాద్, షేక్‌సిలార్, పి. సూరిబాబు, జి. దేముడు, మెంబర్లు సత్యనారాయణ, అప్పలమూర్తి, నూకరాజు, రవీంద్ర పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవం




యానాం: యానాం ప్రభుత్వ హెూమియోపతి, ఆయుర్వేద ఆసుపత్రిలో ప్రప్రథమ జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం స్థానిక హైస్కూల్ రోడ్డుమార్గంలో హెూమియోపతి, ఆయుర్వేద ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఈ వేడుకలకు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడారు. రానున్న కాలంలో జిల్లాకు హెడ్ క్వార్టర్‌గా వైద్యంలో యానాం కీర్తికి ఎక్కుతుందని ఆయన అన్నారు. మూడేళ్ళలో యానాం నియోజకవర్గంలో కోట్లాది రూపాయల వ్యయం తో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. గోపాల్ నగర్‌లో 50 పడకల ఆయూష్ ఆసుపత్రి నిర్మాణానికి సుమారు రూ. 12 కోట్లు నిధులు ఏర్పాటు చేసామన్నారు. కేరళ తరహాలో బిల్డింగ్ డిజైన్ ఫ్రెంచ్ ఆర్కెటెక్‌తో తయారుచేయించా మన్నారు. సుమారు రూ. 500 కోట్ల వ్యయంతో యానాంలో జిప్‌మేర్ ఆసుపత్రి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభంకానున్నాయన్నారు. దీనిలో భాగంగా మొదటి విడతగా రూ. 100 కోట్లతో జిప్‌మేర్ పనులు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. 2020 నాటికి యానాం, జిల్లా వాసులకు మంచి వైద్యసేవలు అందు బాటులోకి వస్తాయాన్నారు. రూ. 14.80 కోట్ల వ్యయయంతో యానాం సివారు గిరియం పేటలో ప్రభుత్వ జాతీయ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి ప్రభుత్వనుంచి అనుమతులు వచ్చాయన్నారు. విద్యా, వైద్య రంగాల అభి వృద్ధితోపాటు క్రీడాలను మెరుగైన స్థితికి తీసుకొచ్చేందుకు అన్ని విధాలా కృషిచేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, హెూమియోపతి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. స్టిఫెన్ సన్, ఆయూర్వేద వైద్యులు కె. రవీంద్ర, ఆసుపత్రి ఎడి సత్యనారాయణ, నేచరోపతి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం వైసిపి పార్టీ పార్లమెంట్ ఆధ్వర్యంలో కీ. శే. గురజాడ అప్పారావు వర్ధంతి సందర్భంగా విగ్రహానికీ పూలమాల వేసి నివాళి అర్పించారు. విశాఖ పార్లమెంట్ జిల్లా యస్.సి .సెల్ రెయ్యి వెంకటరమణ ,మైనార్టీ అధ్యక్షులు బర్కత్ ఆలీ, పార్లమెంట్ విశాఖ జిల్లా మహిళ విభాగ సేవాదళ్ అధ్యక్షురాలు యవశ్రీ ,విశాఖ పార్లమెంట్ జిల్లా ఎస్సిసెల్ జనరల్ సెక్రటరీ కె,చిన్నా ,విశాఖ పార్లమెంట్ జిల్లా కల్చరల్ విభాగ కన్వీనర్ రాధ ,విశాఖ పార్లమెంట్ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షురాలు శశికళ ,స్వామి, తదితరులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## లయన్స్ క్లబ్ భీమిలి ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ కాంప్

భీమునిపట్నంః లయన్స్ క్లబ్ భీమిలి ఆధ్వర్యంలో గురువారం స్థానిక గవర్నమెంటు ఆసుపత్రి వద్దగల ఎగువపేట వేదిక వద్ద పుర ప్రజల ఆరోగ్య సేవా నిమిత్తం ఉచిత డయాబెటిక్ (చక్కెర వ్యాధి) కాంప్ నిర్వహించారు ఉదయం 7.30 నుండి 9.30 వరకు ఈ శిబిరం జరిగింది. ఇందులో సుమారు 200మంది హాజరు అయ్యారు. లయన్స్ క్లబ్ భీమిలి అద్యక్షులు కె. రామకృష్ణ, మెంబెర్స్ డి. రామకోటి, జీ.కృష్ణ శాస్త్రి,. గౌరినాయుడు, వాసుపల్లి కొండ బాబు, వాసుపల్లి ఎల్లాజీ, అల్లిపిల్లి నర్సింగరావు, జీ.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## గురజాడకు ఘన నివాళి

రావులపాలెం: సమాజంలో ప్రతి విద్యార్ధి గురజాడ అప్పారావు జీవిత చరిత్రను స్పూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని ప్రధానోపాధ్యాయులు పాండు అన్నారు. మహాత్మాగాంధి అధ్యయన సంస్థ కార్యదర్శి దుళ్ళ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలు ఆవరణలో ఉభయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాండు అధ్యక్షతన గురజాడ 103వ వర్ధంతి సభ నిర్వహించారు. ముందుగా గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా విద్యార్ధులనుద్దేశించి పాండు మాట్లాడుతూ మహాకవి గురజాడ అప్పారావు విద్యార్ధులకు ఆదర్శంగా నిలుస్తారని, గురజాడచే విరచితమైన దేశమును ప్రేమించుమన్నా, మంచి అన్నది పెంచుమన్నా అనే గేయం నేటికి దేశభక్తిని పెంపొందించే విధంగా దేశ వ్యాప్తంగా అలరారుతుందని ఆయన అన్నా రు. వర్ధంతి సందర్భముగా విద్యార్ధులకు పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలమాంబ అమ్మవారి మారువారం

భీమునిపట్నంః భీమిలి మత్స్యకారుల ఆరాధ్యదైవం శ్రీ పోలమాంబ అమ్మవారి మరియు శ్రీ పెద్దమ్మ తల్లి ఉత్సవం సంధర్భంగా ఎగువపేట గ్రామంలో ఆలయ పూజారి వాసుపల్లి గరగయ్య ఇంటివద్ద నుండి డప్పులు వాయిద్యాలతో బయలుదేరి గ్రామ పురవీధుల్లో తిరుగుచూ సముద్ర తీరంలో ఉన్న శ్రీ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్నారు ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ. గ్రామ పెద్దలకు, ముఖ్యంగా మహిళలకు, చుట్టుపక్కల ప్రాంతాలనుండి వచ్చిన భక్తులకు మరొక్కసారి నాయొక్క అభినందనలు తెలిపారు. ఇందు లో బుడ్డా నీలకంఠం గ్రామాభివృద్ధి సేవాసంఘం అద్యక్షులు గంటా నూకరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లిపిల్లి నర్సింగరావు, కార్యదర్శి వాసుపల్లి కొండబాబు, కోశాధికారి బర్రి కొండబాబు, వాసుపల్లి దాసు, వాసుపల్లి గరగయ్య, మూగి నూకరాజు, పీరుపల్లి ముసలయ్య, పోలీస్ అప్పారావు, పుక్కళ్ళ ఎల్లారావు, వాసుపల్లి ఎల్లాజి (రంగ), అల్లిపిల్లి శ్రీను, మైలపల్లి షణ్ముఖరావు మరియు మైలపల్లి లక్ష్మణ రావు పోలమాంబ అమ్మవారి మహోత్సవములను ఇంత విజయవంతం గా జరిగినందుకు సహకరించిన ఎగువపేట గ్రామాభివృద్ధి సేవాసంఘం సబ్యులకు, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత

**డిసెంబర్ 1న ర్యాలీ మరియు అవగాహన సదస్సు .. కొత్త నినాదం, ఆశయంతో ప్రత్యేక సమావేశాలు**

**హెచ్ఐవి సోకిన వారికి ప్రత్యేక వైద్య సేవలు .. అన్ని ఆరోగ్య కేంద్ర్రాలలో రక్తపరీక్షల నిర్వహణ**

**ప్రజల ఆరోగ్య భద్రత - మాతా శిశు సంరక్షణే ధ్యేయం .. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. తిరుపతిరావు**




విశాఖపట్నంః ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా డిశంబరు 1వ తేది ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. తిరుపతిరావు అన్నారు. శుక్రవారం డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని ఒక కొత్త నినాదం, ఆశయంతో జరుపుకుంటున్నామన్నారు. అదే విదంగా ఈ సంవత్సరం కూడా మీ హెచ్ ఐ వి స్థితిని తెలుసుకోండి అనే నినాదంతో కొత్తగా ఏ ఒక్కరిని హెచ్ ఐ వి భారిన పడకుండా చేయడం, ఇప్పటికే హెచ్ ఐ వి సోకిన వారిని ఎటువంటి వివక్ష లేకుండా సామూహికంగా కలుపుకొని పోవడం ప్రధాన అంశంగా పెట్టుకొని అన్ని ప్రభుత్వ శాఖలు మరియు ప్రభుత్వసంస్థలు, స్వచ్ఛంద కార్యకర్తలు సంయుక్తంగా కృషి చేసి లక్ష్యాన్ని చేరుకొనే విదంగా జరుగుతుందన్నారు. హెచ్ ఐ వి సోకిన గర్భిణీలకు ప్రత్యేకంగా వైద్య సేవలను అందించడం తో పాటు పుట్ట బోయే శిశువులకు ఈ వ్యాధి సోకకుండా తగిన మందులను అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 21 పరీక్ష కేంద్రాలు, రెండు సంచార పరీక్ష కేంద్రాలు ఉన్నాయని, అన్ని ఆరోగ్య కేంద్రాలలో రక్త పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం 9 గంటలకు జి.వి.ఎం సి గాంధీ విగ్రహం నుండి ర్యాలీ బయలు దేరి ఎ యు అంబేద్కర్ అసెంబ్లీ హాలు వరకు కొనసాగి అక్కడ సమావేశం జరుగుతుందన్నారు. ప్రజల ఆరోగ్య భద్రత మాతా శిశు సంరక్షణ ధ్యేయంగా పలకరింపు - 2 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డిశంబరు 1 నుండి 31వ తేది వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళా శిశు సంక్షేమం, పట్టణ పేదరిక నిర్మూలన, వైద్య ఆరోగ్య శాఖల సిబ్బంది సమన్వయంతో బృందంగా ఏర్పడి ఇంటింటికి సందర్శించి ఆయా గృహాలలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులను గుర్తించి వారికి టీకాలు, వ్యాదుల నివారణకు సంబందించి వైద్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. ఆశా, అంగన్ వాడీ వర్కర్లు రోజుకు 10 గృహాలను సందర్శిస్తారన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 71 స్వైన్ ఫ్లూ కేసులు నమోదయ్యాయని, 5గురు 60సంవత్సరాల పైబడి ఇతర దీరకాల వ్యాధులు కలిగిన వారు చనిపోయారన్నారు. దగ్గు, జలుబు, గొంతునొప్పి, కళ్లమంటలు, జ్వరం తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య పరీక్షలను చేయించుకోవాలన్నారు. ముందు జాగ్రత్తగా దగ్గిన, తుమ్మిన కర్చీఫ్ లను అడ్డుగా పెట్టుకొని చుట్టప్రక్కల వారికి వ్యాప్తి చేందకుండా చూసుకోవాలన్నారు. (

గామీణ ప్రాంతాలలో కన్న పట్టణ ప్రాంతాలలో ఈ కేసుకు ఎక్కువగా నమోదౌతున్నాయన్నారు. స్వైన్ ఫ్లూ పరీక్షలకు సంబందించి జిల్లాలో 12 సెంటర్లు ఉన్నాయన్నారు. కె.జి.హెచ్, చెస్ట్ ఆసుపత్రులలో వెంటిలేటర్లు, ప్రత్యేక వార్డులు, స్పెషలిస్టు డాక్టర్లు ఉన్నారన్నారు. విలేఖరుల సమావేశంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రాణాధికారి డా.రమేష్ పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం

భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గం, భీమిలీ జోన్ వై.యెస్.అర్.సి.పి విశాఖ పార్లిమెంట్ కోఆర్డినేటర్ ఎం.వి.వి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ యొక్క వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల విచ్చేసి ప్రారంభించారు. విజయనిర్మల మాట్లాడుతూ ఎం.వి.వి సత్యనారాయణ తలపెట్టిన ఈ వైద్య శిబిరం వల్ల విశాఖ జిల్లా వాసులకు మేలు జరుగుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భీమిలీ పట్టణ అధ్యక్షులు అక్కరమాని.వెంకటరావు , రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అక్కరమాని మంగరాజు ,నియోజకవర్గ మహిళ అధ్యక్షరాలు జీరు. సుజాత ,వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గుపిల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జీరు.వేంకట రెడ్డి ,బూత్ ఇంచార్జ్ ఉప్పాడ.నాగేశ్వరరావు ,యూత్ అధ్యక్షుడు బింగి.హరి కిరణ్ రెడ్డి, ఐటీ విభాగం నియోజకవర్గ జిల్లా అధ్యక్షుడు గరికిన వెంకట్, పందిరి విజయకుమార్, సేవాదల్ అధ్యక్షుడు మారుపల్లి రాము,జిల్లా కార్యదర్శి కుంచ.శివరామకృష్ణ,వార్డ్ అధ్యక్షుడు చింతగుంట. శివ, సూరిబాబు,సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రన్న పెళ్ళి కానుక పంపిణీ

భీమునిపట్నంః భీమిలి డివిజన్ 23 వార్డు కొంకివీధి లో వివాహం చేసుకుంటున్న కాళ్ళ నారాయణమ్మ,జరజాపు సతీష్ కుమార్ కు చంద్రన్న పెళ్ళికానుక రూ.35,000 బాండ్ ను భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు పంపిణి చేశారు . ఈ సందర్భంగా గంటానూకరాజు మాట్లాడుతూ ఈరోజుల్లో ఆడపిల్లలకు పెళ్ళి చేయాలంటే ఆ కుటుంబం లో పెద్దకు తలకు మించిన భారమవుతుందనీ అన్నారు. ఇలాంటి సమయంలో ఆదుకోవడానికి ఆకుటుంబం నకు ధైర్యంగా ఉండేందుకు నేనున్నానంటూ భరోసా ఇచ్చేది చంద్రన్న పెళ్ళి కానుక అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాసరపు నాగరాజు, పెంటపిల్లి యోగి, మారోజు సంజీవ్ కుమార్, గిడుతూరి శ్రీనివాసరావు,అప్పికొండ నూకరాజు, పైడిపల్లి నర్సింగరావు, ,గూడపు రాజు తదితరు లు పాల్గొన్నారు

## పౌరసరఫరాల సంస్థ గోదాము ప్రారంభం

భీమునిపట్నంః గురువారం పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన మండల స్థాయి పౌరసరఫరాల సంస్థ గోదామును భీమిలి నియోజకవర్గ ఇన్ చార్జ్ విజయ్ బాబు, పౌరసరఫరాల సంస్థ చైర్మన్ శ్రీ చల్లా రామకృష్ణారెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం మండల ఎం.పి.పి. కాళ్ల పద్మనగేష్ , జడ్పీటీసీ దామోదర రావు గారు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి, మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు, జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి, సహాయ పౌరసరఫరాల శాఖాధికారి, పద్మనాభం తహశీల్దార్, మహిళలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## దేవతిలకుల ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం



అమలాపురం: పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండలో దేవతిలకుల యువజన ఆత్మీయ సమావేశం, కార్తీక వన సమరాధనలో భాగంగా దేవతిలకుల రాష్ట్ర యువజన సంఘం ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. రాజమండ్రి జిఎస్ఎల్ హాస్పిటల్ వారు వివిధ విభాగాల్లో వారి సేవలను అందించారు. జనరల్ సర్జన్, గుండె సంబంధిత వైద్య, ఆర్థోపెటిక్, స్త్రీల వైద్య పరీక్షలు నిర్వహించి వారి అందరికి ఉచిత మందులు పంపిణీ చేశారు. కంటి సంబంధిత వైద్యం నిర్వహించి డాక్టర్ సూచనలు మేరకు 110 మందికి ఉచిత కళ్ళజోడులు, కంటి చూపుతో బాధపడుతున్న 9 మందికి అవసరమైన మేరకు కంటి ఆపరేషన్లు. అలాగే నరసాపురం న్యూలైఫ్ మినిస్ట్రీస్ వారి డెంటల్ వైద్య శిబిరం (మొబైల్ డెంటల్ క్లినిక్) దంత సంబంధిత వైద్య పరిక్షలు చేశారు. ఈ వైద్య శిబిరాలు నందు మొత్తం 10 మంది డాక్టర్లు వారి సేవలను అందించారు. సుమారు 600 మంది ఈ ఉచిత వైద్య పరీక్షలు వినియోగించుకున్నారు అని కమిటీ సభ్యులు తెలియ జేసారు. ప్రతి సంవత్సరం ఇలాంటి సేవ కార్యక్రమాలను మాచే నిర్వహించాడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న బంధుమిత్రులకు, పెద్దలకు, దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి సహకరించిన బంధుమిత్రులందరికి కృతజ్ఞతలు తెలుపుతూ ఇక ముందు బంధువులలో ఉన్న దిగువ, మధ్యతరగతి పేదవారికి సహాయం చేయడానికి ప్రణాళికలు తయారు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వారు పేర్కొన్నారు. సభ్యులు దేవగళ్ల నాగేశ్వరరావు, బసా రవి, చిట్టాల వెంకట రమణ, తుమ్మూరి రమణ, సూర్య భాస్కర్, సురేందర్, వరలక్ష్మి, సాయి ప్రసాద్, కుమార్, వెంకి, మణికంఠ సాయి, సుబ్బు ఇంకా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, యువతి యువకులు పాల్గొన్నారు.

## వంచనపై గర్జనకు పిలుపు



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం కాకినాడలో జరిగినటువంటి వంచనపై గర్జన కార్యక్రమానికి భారీ ఎత్తులో పాల్గొనడం జరిగింది. ఈ వంచనపై గర్జన కార్యక్రమంలో ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పని తీరుపై ప్రతిపక్ష నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి వంచనపై గర్జనపై పిలుపు మేరకు శుక్రవారం కాకినాడలో జరిగిన కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెసు పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు వంచనపై గర్జన కోసం మాట్లాడటం జరిగింది.

ఈ కార్యక్రమంలో అన్నవరం టౌన్ అధ్యక్షుడు రాయవరపు.భాస్కరరావు, మాజీ ఉపసర్పంచ్ సరమర్ల. మోషేరావు, బీఎస్సీ .ప్రసాద్, బొబ్బిలి. వెంకన్నబాబు, బండారు. అర్జు నరావు, గణేశుల.బాబ్జీ సింగంపల్లి.రాము, గొర్ల. బుజ్జి తదితర్లు పాల్గొన్నారు.

## తమ న్యాయమైన డిమాండ్లను తక్షణం పరిష్కరించాలి

రావులపాలెం : తమ న్యాయమైన డిమాండ్లను తక్షణం పరిష్కరించకుంటే సమ్మె తీవ్రతరం చేస్తామని బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సంఘం ఐసిఇయు వి. ఈశ్వరరావు డిమాండు చేసారు. శుక్రవారం రావులపాలెం బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో కేంద్ర ప్రభుత్వానికి తమ డిమాండ్లుపై ఏకగ్రీవ తీర్మానం చేసారు. తమ ప్రధాన డిమాండ్లు అయిన 1-1-2017 నుండి వేతన సవరణ, పెన్షన్ సవరణ, 4జి స్ప్రెక్ట్రమ్, రిక్రూటీలకు 2వ పిఆర్సి, సూపర్ ఏన్యువేషన్ అమలు చేయాలనే తమ న్యాయమైన డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని, లేనిచో ఈ నెల 3 నుండి నిరవదిక సమ్మెను చేస్తామని ఈ సందర్భముగా తెలిపారు. ఈ సమావేశంలో బేరిక్ యూనిట్ అధ్యక్షులు ఎన్. ఉమామార్కండేశ్వరరావు, కార్యదర్శి ఎస్. దుర్గారావు, జి. సుబ్రహ్మణ్యం, డి. శ్రీనివాస్, డి. సురేష్ కుమార్, జి.వి. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# గీతంలో ఆకట్టుకున్న 'జెమ్ ఫ్లాష్ గిగ్'



సాగర్‌నగర్‌: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా డిసెంబరు 7, 8 తేదీలలో జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న గీతం ఎక్సలెన్స్ మీట్ (జెమ్-2018) లో భాగంగా ఫ్లాష్‌మాబ్ తరహాలో జెమ్‌ఫ్లాష్ గిగ్‌ను శుక్రవారం గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆవరణలో నిర్వహించినట్లు ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా తెలిపారు. విద్యార్థుల సమూహంలోకి అకస్మాత్తుగా వాద్య పరికరాలతో ప్రత్యక్షం అయి వివిధ ప్రాంతాలకు చెందిన సంగీతాలను వినిపిస్తూ అకట్టుకోవడం ఫ్లాష్‌గిగ్‌లో ప్రత్యేకత. ఇప్పుడిపుడే దేశంలో ప్రాచర్యం పొందుతున్న ఫ్లాష్ గిగ్‌ను గీతం ఆవరణలో విజయవంతంగా ప్రదర్శించారని జెమ్-2018 డిప్యూటి సిఇఓ గా వ్యవహరిస్తున్న ఉన్నత్ చోప్రా తెలిపారు. గీతం ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750



















VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com